క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం

కడ్తాల్: మండల పరిధి ముద్విన్‌గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు రూ.11 వేలు, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ ఆలయానికి రూ.11 వేల విరాళాన్ని గ్రామ మాజీ ఉప సర్పంచ్ వినోద్‌గౌడ్.. శనివారం నిర్వాహకులకు అందజేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, పర్వతాలు, జంగయ్య, గోపాల్‌గౌడ్, జంగయ్య, శ్రీనుగౌడ్, వెంకటేశ్, యాదయ్య, నర్సింహ, రాంచంద్ర తదితరులు ఉన్నారు.

బీమా సౌకర్యం వినియోగించుకోండి

ఆమనగల్లు: అర్హులైన రైతులు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత సూచించారు. శనివారం మార్కెట్ యార్డులో ఏర్పాటు సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ఏడాది జూన్ 5 లోపు కొత్త పట్టాదారు పాసుపుస్తకం పొందిన వారితో పాటు, గతంలో బీమాకు దరఖాస్తు చేయని వారు ఈ నెల 12వ లోపు నామినేషన్ దరఖాస్తు ఫారం నింపి, వ్యవసాయాధికారులకు అందించాలని పేర్కొన్నారు. రైతు ఆధార్, పట్టా పాసుపుస్తకం, నామిని ఆధార్‌కార్డు, జిరాక్స్ కాపీలను జతచేయాలని చెప్పారు. 18 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు తీజ్ వేడుకలు

కడ్తాల్: మండల పరిధి కొండ్రిగానిబోడ్‌తండాలో తీజ్ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించనున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలకు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా నూలు పూర్ణిమ గాయత్రీయజ్ఞం


గాయత్రీయజ్ఞంలో పద్మశాలీలు

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ భక్తమార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం నూలు పూర్ణిమ గాయత్రీయజ్ఞం, యజ్ఞోపవీతధారణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీయులు యజ్ఞోపవీతధారణ చేశారు. అనంతరం పదోతరగతి, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను పద్మశాలీసంఘం, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి శివలింగం, కోశాధికారి సత్యరాములు, మండల పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి, నాయకులు శ్రీనివాస్, అప్పం శ్రీనివాస్, శ్రీధర్, యాదగిరి, చెర్కు రవి, యాదగిరి, గుజ్జరి ప్రవీణ్, శ్రీధర్, కోట అశోక్, మధు, బావండ్ల శంకర్, భాస్కర్, రఘు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం పడకల్ వాసి కుట్టి జంగమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుంచి రూ.60 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాయకులు నీలకంఠ, మంజునాథ్, శశాంక్, దీక్షిత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యదర్శిగా అభిషేక్



ఇబ్రహీంపట్నం: బీజేపీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యదర్శిగా అభిషేక్‌ను నియమించామని ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మహేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పదవి వచ్చేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.


ఇబ్రహీంపట్నం రూరల్: పోల్కంపల్లిలో.. తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్క


కడ్తాల్: మక్తమాధారంలో.. మార్కెట్ చైర్ పర్సన్ యాటగీత


కడ్తాల్: సందడిగా రాఖీ దుకాణం


ఇబ్రహీంపట్నంలో రాఖీల విక్రయం

అనురాగ ఆత్మీయ'బంధం'

సోదరీ సోదరిమణుల అనుబంధానికి, ఆప్యాయతలకు ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, మహేశ్వరం తదితర ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు.. అన్నదమ్ములకు రాఖీ కట్టారు. అనంతరం.. అన్నదమ్ములు తోచిన కానుకలు అందజేసి ఆడపడుచుల ఆశీర్వాదం పొందారు. రక్షగా ఉంటానని హామీనిచ్చారు. రక్షాబంధన్ సందర్భంగా రాఖీ, మిఠాయి విక్రయ దుకాణాల్లో సందడి నెలకొంది. మహిళల రాకపోకతో ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలతో రహదారుల్లో పండగ వాతావరణం కనిపించింది. –సాక్షి, నెట్‌వర్క్


ఆమనగల్లు: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క


తుక్కుగూడ: రావిర్యాలలో..


ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి


కడ్తాల్: మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు రాఖీ కడుతున్న సోదరి


మీర్‌పేట: జిల్లెలగూడలో..


కడ్తాల్: డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డికి..


ఇబ్రహీంపట్నం: దండుమైలారంలో..


ఇబ్రహీంపట్నం రూరల్: గ్రంథాలయ కమిటీ జిల్లా మాజీ చైర్మన్ వెంకటరమణారెడ్డికి.. విద్యార్థినులు


కడ్తాల్: సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తాకు రాఖీ కట్టిన సోదరీమణులు


యాచారంలో..


ఇబ్రహీంపట్నం: ప్రయాణికులతో రద్దీగా ఉన్న బస్టాండ్


కందుకూరు: కొత్తగూడ కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఒకరికి ఒకరు రాఖీ కట్టుకున్న విద్యార్థినులు


కందుకూరు: పీసీసీ ప్రధాన కార్యదర్శి జంగారెడ్డికి రాఖీ కడుతున్న సోదరి


ఆమనగల్లు: బీజేపీ నేత ఆచారికి మనవరాలు


మాడ్గులలో..


ఇబ్రహీంపట్నం: రాఖీలు కడుతున్న చిన్నారి


ఇబ్రహీంపట్నం: సోదరికి బహుమతి అందజేస్తున్న సోదరుడు


కందుకూరు: కొత్తగూడలో..


పహాడీషరీఫ్‌లో..


ఇబ్రహీంపట్నం: మిఠాయి దుకాణంలో..



కందుకూరు: కిక్కిరిసిన ప్రయాణికులతో వెళ్తున్న బస్సు


మీర్‌పేటలో..

స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి
- యూత్ కాంగ్రెస్ నాయకులు
- ఘనంగా ఆవిర్భావ దినోత్సవం
- ర్యాలీలు తీసిన శ్రేణులు


ఆమనగల్లు: యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆమనగల్లు: స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని యూత్ నాయకులు అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ 65 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై జెండాను ఆవిష్కరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం, మాజీ ఎంపీపీ ధనుంజయ, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు రాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజేశ్, నాయకులు షాబుద్దీన్, కొండల్‌రెడ్డి, ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కరీం తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండల కేంద్రంలో..

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అజీం, కాంగ్రెస్ నాయకులు రవీందర్ యాదవ్, కృష్ణ, ఆరిఫ్, శ్రీశైలం, రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో పనిచేయాలి

కడ్తాల్: యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని, పార్టీ అభివృద్ధికి పాటుపడాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్ అన్నారు. యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో మండల కేంద్రం ప్రధాన కూడలిలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు దళపతిగౌడ్, నాయకులు రాజేందర్‌గౌడ్, శాబుద్దీన్, భానుకిరణ్, భరత్‌యాదవ్, ఇమ్రాన్‌బాబా, వినోద్‌నాయక్, మల్లేశ్, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.


కడ్తాల్‌లో..

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఆమనగల్లు: ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర చెంచు యువజన సంఘం అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కొమురంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం, మాజీ ఎంపీపీ ధనుంజయ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు క్యామరాజేశ్, షాబుద్దీన్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ఖాదర్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.


కొమురం భీమ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి

- ఈ నెల 13 వరకు అవకాశం
- మండల వ్యవసాయాధికారి రవినాథ్


రైతు వేదికలో దరఖాస్తులు స్వీకరిస్తున్న వ్యవసాయ అధికారి రవినాథ్

యాచారం: కొత్తగా పట్టాదారు, పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ సూచించారు. గతంలో బీమా చేసుకోని, కొత్తగా పట్టాదారు, పాసుపుస్తకాలు పొందిన వారు ఈ 13వ తేదీ వరకు ఆయా గ్రామాల్లోని క్లస్టర్ రైతు వేదికల్లో అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు రైతు ఆధార్‌కార్డు, పట్టాదారు, పాసుపుస్తకం, నామిని ఆధార్‌కార్డుల జిరాక్స్ కాపీలను జతపర్చాలని పేర్కొన్నారు. ఈ అవకాశమని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామాల క్లస్టర్ల వివరాలు

యాచారం క్లస్టర్: యాచారం, మొగుళ్లవంపు, నందివనపర్తి, నస్దిక్‌సింగారం, మల్కీజ్‌గూడ, తక్కళ్లపల్లి, తక్కళ్లపల్లి తండా (వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్‌కుమార్) ఫోను నంబరు. 6305920174. – నక్కర్తమేడిపల్లి క్లస్టర్: నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, కొత్తపల్లి, తాడిపర్తి, కుర్మిద్ద ఏఈఓ రమేష్ ఫోన్ నంబర్- 6305920175. – గునుగల్ క్లస్టర్: గునుగల్, గడ్డమల్లయ్యగూడ, చౌదర్‌పల్లి, మొండిగౌరెల్లి, చింతుల్ల, ధర్మన్నగూడెం ఏఈఓ రాధమ్మ. ఫోను నంబరు 6305920176. – మాల్ క్లస్టర్: నల్లవెల్లి, మాల్, మంతన్‌గౌరెల్లి, మంతంగౌడ్, సుల్తాన్‌పూర్, చింతపట్ల, తమ్మలోనిగూడ ఏఈఓ వసంత. ఫోను నంబరు 6305920177.

నేడు ఊర పోచమ్మ బోనాలు

- ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఉత్సవ కమిటీ
- పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ


అమ్మవారు

ఇబ్రహీంపట్నం: శ్రావణ మాసం బోనాలకు ఊర పోచమ్మ ఆలయం ముస్తాబైంది. ఆదివారం నిర్వహించే ఉత్సవాల నేపథ్యంలో దేవాలయాన్ని విద్యుత్ దీపాలు, పచ్చతోరణాలతో అలంకరించారు. ఆలయ పరిసరాలను సుందరీకరించారు. రోడ్లకు ఇరువైపులా విద్యుత్ దీపాలు అమర్చారు. మైక్‌సెట్లు, భారీ స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. అమ్మవారి చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలను కట్టారు. ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. శనివారం గణపతి పూజ, అమ్మవారికి ఒడి బియ్యం తదతర కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం సాయంత్రం డప్పుచప్పుళ్ల నడుమ, పోతు రాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా నెత్తన బోనంతో మహిళలు అమ్మవారి సన్నిధికి చేరుకుంటారు. అనంతరం పూజలు చేసి, నైవేద్యంగా బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ ముత్యాల భాస్కర్ మాట్లాడుతూ.. వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, భక్తులు సహకరించాలని కోరారు. ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.